quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 196 | ఆదివారం, ఏప్రిల్ 07 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.


తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

## మోడీ పాలనలో పేదలు

# మరింత పేదలు

- కార్పొరేట్ కంపెనీలకు లక్షలకోట్లు మాఫీ
- రైతులకు మాత్రం మొండిచేయిచూపిన మోడీ
- తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేసిచూపాం
- దేశంలోనూ ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం
- గత సిఎం కెసిఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు
- మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని ఆకాంక్ష
- తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ



**హైదరాబాద్,ఏప్రిల్6(క్విక్ టుడే) :** నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని.. ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని.. తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటివని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యోగులకు సంవత్సరానికి రూ.1 లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు.. ఆఫీసులో, ఇంట్లో కలిపి రెండు ఉద్యోగాలు చేస్తున్నారని ప్రశంసించారు. సంవత్సరానికి ప్రతి పేద మహిళకు రూ.1 లక్ష ఇస్తామని, ఆ డబ్బులను నేరుగా బ్యాంకుల్లో వేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో తరహాలోనే దేశంలోనూ కులగణన చేస్తామని, కులగణన చేస్తే అన్ని విషయాలు బయటపడతాయని వెల్లడించారు. దేశంలో ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు.. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తామని మాటిచ్చారు. మిగతా 4లో...



## మేము ప్రతిష్టాత్మక రామమందిరం నిర్మించాం

- కాంగ్రెస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది
- ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి కూడా రాలేదు
- అజ్మీర్ సభలో ప్రధాని మోడీ విమర్శలు

**జయపుర,ఏప్రిల్6((క్విక్ టుడే) :** నవ భారత నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజస్థాన్ అజ్మీర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అజ్మీర్ లో పర్యటించారు. ప్రధాని మోదీ రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం రోడ్లపైకి వచ్చారు. ప్రధాని మోదీకి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు అయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన రామమందిర నిర్మాణాన్ని తాము నిర్మించామన్నారు. ఈ నిర్మాణంతో మీారందరూ మిగతా 4లో...

## బిఆర్ఎస్‌ను తొక్కినట్లే..

# బిజెపిని తొక్కుతాం

- ఇచ్చిన హామీలు అమలు చేయని మోడీకి ఓటెందుకు
- ఉద్యోగాల పేరుతో మోసం చేసినందుకా..
- ఎందుకు బిజెపికి ఓటేయాలో ప్రజలు ఆలోచించాలి
- కెసిఆర్ ఇష్టం వచ్చినట్లే మాట్లాడితే చర్లపల్లిలో చిప్పకూడు ఖాయం
- తుక్కుగూడ సభలో ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్6(క్విక్ టుడే) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కార్యకర్తల చెమట చిందించడం వల్ల తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని గుర్తుచేశారు. బిఆర్ఎస్‌ను తొక్కినట్లే బిజెపిని కూడా తొక్కాలన్నారు. పదేళ్లుగా ప్రధాని పదవిలో ఉన్న మోడీ..మరోమారు ఎందుకు ప్రధాని కావాలని అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వనందుకా..రైతులపై కాల్పులు జరిపినందుకా అంటూ విమర్శలు గుప్పించారు. తుక్కుగూడలో జరిగిన జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గోదావరి, కృష్ణా నది పోటెత్తి సునామీ సృష్టిస్తే ఎలా ఉంటుందో తుక్కుగుడ అలా కనిపిస్తోందని కార్యకర్తలను రేవంత్ రెడ్డి ఉత్తేజ పరిచారు. తమపై గుజరాత్ ఆధిపత్యం నడవదని తేల్చిచెప్పారు.ఉద్యోగాల పేరుతో బీజేపీ మోసం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతులను చంపినందుకు బీజేపీకి ఓటేయాలా? మతాల మధ్య చిచ్చు పెట్టినందుకు వేయాలా..? అని రేవంత్ అడిగారు. ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య చిచ్చు పెట్టి మరోసారి అధికారంలోకి



వద్దామని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. హైదారాబాద్‌లో వరదలు వస్తే ప్రధాని మోదీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. మోదీకి తెలంగాణ అంటే చిన్న చూపు అని వివరించారు. నమో అంటే కొత్త అర్ధం చెప్పారు. నమ్మితే మోసం పోవడం ఖాయం అన్నారు. బీజేపీని బొంద పెట్టే వరకు నిద్రపోవద్దని రేవంత్ రెడ్డి మిగతా 4లో...

## కెసిఆర్ చేసిన ద్రోహానికి

# బొందపెట్టాల్సిందే

- కాళేశ్వరం పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారు
- మిషన్ భగీరథలో వేలకోట్ల కుంభకోణం
- చేనేతకు చేసిన ద్రోహం అంతాఇంతాకాదు
- మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, జూపల్లి, పొన్నం

**హైదరాబాద్,ఏప్రిల్6(క్విక్ టుడే) :** తెలంగాణకు భారాస అధ్యక్షుడు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోతులో పాతిపెట్టాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు,ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. కరీంనగర్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు మండిపడ్డారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ కెసిఆర్ తెచ్చిన కరువు అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ పేరుతో రూ. వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. చేనేత కార్మికులకు



తీవ్ర ద్రోహం చేసిందే కేసీఆర్ అని, మంత్రి పొన్నం ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులను సృష్టించిందే భారాస ప్రభుత్వమని అన్నారు. సిరిసిల్ల జిల్లా చేనేత కార్మికులను ఇంటికి భోజనానికి పిలిపించి చెప్పిన ఒక్క మాటైనా అమలు మిగతా 4లో...

## సిబిఐకి అనుమతిపై కోర్టులో

# కవిత సవాల్



వివరాలు 4లో

## మండుటెండల్లో చల్లటి వార్త

## రెండ్రోజుల్లో అక్కడక్కడా వర్షాలు



వివరాలు 4లో

## దేశ ప్రజాస్వామ్యానికి

# తీవ్ర ముప్పు

- 370 సీట్ల లక్ష్యం కోసం విపక్షాలకు బెదిరింపులు
- రాజ్యాంగాన్ని మార్చేందుకు మోడీ కుట్రలు
- జైపూర్ ఎన్నికల ప్రచారంలో సోనియా విమర్శలు



**జైపూర్,ఏప్రిల్6(క్విక్ టుడే) :** దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నిప్పులు చెరిగారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి మిగతా 4లో...

## తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

### రైతుదీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు



**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్6(క్విక్ టుడే) :** తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఈ దుస్థితి ఊహించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో రైతు మిగతా 4లో...

# గంజాయి అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు

## నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి - రూ.1.93 కోట్ల విలువైన 1379 కేజీల అక్రమ గంజాయిని దహనం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6. (క్విక్ టుడే ) :** మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణా పైన జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపడంతో పాటు అక్రమ గంజాయి నివారణ పైన నిరంతర నిఘా పెడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో 26 కేసులలో 1379 కేజీల గంజాయిని సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం జనావసానికి దూరంగా ఉన్నటువంటి నార్కట్ పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు శనివారం జిల్లా యస్.పి, డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి చందన దీప్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 26 కేసులలో 1379 కిలోల గంజాయిని సీజ్ చేసి నిర్వీర్యం చేయడం జరిగింది అని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అని,జిల్లా పోలీసులు నిరంతరం నిఘా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,యస్.బి డి.యస్.పి రమేష్, నల్లగొండ డి.యస్.పి శివరాం రెడ్డి, , డి.సి.ఆర్.బి డి.యస్.పి సైదా, సీఐ రాఘవరావు, బీసన్న,సైదులు, నాగరాజు,ఆర్.ఐ లు సురాప్ప నాయుడు,సంతోష్,యస్.ఐ అంతి రెడ్డి పాల్గొన్నారు.



# నల్లగొండ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6. (క్విక్ టుడే ) :**

భారతీయ జనతా పార్టీ నిర్మాణంతో పాటు మనుగడ కోసం ఎంతో మంది మహానుభావుల ప్రాణ త్యాగాలు పోరాటం దాగి ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు డా”నాగం వర్షిత్ రెడ్డిబిజెపి నల్గొండ పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం పండిట్ దీన్ దయాల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సీట్లతో బిజెపి దేశ వ్యాప్తంగా ప్రస్థానం ప్రారంభించి నేడు 303 సీట్లతో దేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి స్వతహాగా 353 సీట్లను గెలవడంతో పాటు ఎన్డీఏ కూటమి 400 సీట్లతో మూడోసారి అధికారంలోకి రానున్నట్లు సర్వేలు చెబుతున్నాయి అన్నారు, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు, రైతులు, మేధావులు, యువత కోరుకుంటున్నారని నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదగనుందన్నారు. ప్రతి ఒక్కరు బీజేపీ ఆదరించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, మెహబూబాబాద్ ప్రబారి నూకల వెంకటనారాయణ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనుమంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి జిల్లా ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశం, జిల్లా కోశాధికారి పకీరు మోహన్ రెడ్డి, కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, చింతా ముత్యాల రావు, దాసోజు యదరిరాచారి,గడ్డం మహేష్,జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, మహిళా మోర్చ అధ్యక్షురాలు రావిరాల కాశమ్మ, మిట్టపల్లి రామకృష్ణ, యువమోర్చ జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతి స్వరూప్, పట్టణ ఉపాధ్యక్షులు మంగళపల్లి కిషన్, టంగుటూరి శ్యామ్, నీరజ, అనుముల దేవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# తుక్కుగూడ జనజాతరకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఎప్రిల్ 6.(క్విక్ టుడే ) :** తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి బస్సులు, కార్లతో పాటు వివిధ వాహనాలలో తుక్కుగూడ బాట పట్టారు. దీంతో నల్లగొండ పట్టణం నుంచి నార్కట్పల్లి వరకు రోడ్డు బహిరంగ సభకు వెళ్లే వాహనాలతో కిక్కిరిసిపోయాయి. నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి వాహనాలు ర్యాలీగా తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపు మేరకు నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 10 నుంచి 15 వేల వరకు బహిరంగ సభకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నానిఫెస్టోను ప్రకటిస్తారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి సైదులు, సూరెడ్డి సరస్వతి, దుబ్బ రూపా, లలిత,పలువురు కౌన్సిలర్లు, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కత్తుల కోటి, గాలి నాగరాజు, జూలకంటి సైదిరెడ్డి, కార్తీక్ తో పాటు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



PLOTS FOR SALE



JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE



INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# టీఎన్జీవో ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6. (క్విక్ టుడే ) :** టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీఎన్జీభవన్లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకుఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. టీఎన్జీవో భవనంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి, సెక్రటరీ శేఖర్ రెడ్డి, కోశాధికారి జయరాజ్, టీజీవో ప్రెసిడెంట్ ముజీబ్, కార్యదర్శి శ్రీనివాస్ టీఎన్జీవో మాజీ జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు మామిడాల రమేష్, ప్రస్తుత టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల సమస్యలు పరిష్కరించాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 6 (క్విక్ టుడే ) :** నల్లగొండలో చిన్న పత్రికల సంఘం కార్యాలయంలో స్మాల్ అండ్ మీడియం డైలీ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశనికి రాష్ట్ర అధ్య క్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న పత్రికలకు నూతన ఇన్ పానె ల్మెంట్ ,అక్రిడేషన్ కార్డులు, రేట్ కార్డు, గ్రేడింగ్ పెరుగుదల జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇవ్వా లని,ప్రభుత్వం ఈ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని చిన్న పత్రికా జర్నలిస్టులకు న్యాయం చేయాలని వారు కోరారు. తదనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగార్లపాటి కృష్ణారెడ్డి ని, సహాయ కార్యదర్శి వెన్నమళ్ళ రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు గంగ దారి వెంకటేశ్వర్లు, ఏ మదనాచారి, ఫైనాన్స్ కమిటీ మెంబర్ వి సుభాష్ రెడ్డి, గ్రీవెన్స్ కమిటీ మెంబర్ సుధీర్ కుమార్ గార్లను స్మాల్ అండ్ మీడియం డైలీ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కమిటీ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కంది సూర్యనారాయణ జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ ఉపాధ్యక్షులు దోసపాటి ముత్తయ్య అన్నేబోయిన మట్టయ్య ప్రధాన కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శులు పెద్ద గోని మధు, మానే శోభన్ బాబు కొండ నరసింహ స్వామి కోశాధికారి గుడిపాటి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు కుద్దూస్ నటవ కృష్ణారావు వలిగొండ మల్లయ్య ఇమ్మడి సందీప్ కొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గుత్తా సుఖేందర్ రెడ్డి తో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ భేటీ



నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6. (క్విక్ టుడే ) : తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని భువనగిరి పార్లమెంట్ బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిసారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

# తాగునీటిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్
- కిష్టంపేట గ్రామంతో పాటు పలు గ్రామాల్లో పర్యటన



**చెన్నూరు, ఏప్రిల్ 06, క్విక్ టుడే న్యూస్ :** కిష్టంపేటలో తాగునీటి కష్టాలు గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్ కిష్టంపేట గ్రామంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించి నీటి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కిష్టంపేట గ్రామంలో పలు ప్రాంతాలకు నేటికీ మిషన్ భగీరథ నీరు అందుబాటులో లేకపోగా ఆర్డబ్ల్యూఎస్ అధికారి సరిత తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే మిషన్ భగీరథ నీరు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలని చెడి పోయిన పలు బోర్లకు మరమ్మతులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాల నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీరు బాధ్యత అందించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో మోహన్ ఎంపీవో అజ్మత్ అలీ ఆర్డబ్ల్యూఎస్ డీఈ వెంకటేష్ పలువురు అధికారులు ఉన్నారు.

# నారాయణపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చెన్నూరు, ఏప్రిల్ 06, క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండలం నారాయణపూర్ గ్రామం లో ఫ్యాక్స్ అధ్యర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రని సెంటర్ ఇంచార్జి జగదీష్ ఆధ్వర్యంలో ప్రారభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాని ప్రభుత్వ కొనుగోలు కేంద్రలలోనే అమ్మాలన్నారు. దళరులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు. యాసంగి వరి ధాన్యంకు ప్రభుత్వ కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటల్ కు రూ.2203 కామన్ గ్రేడ్ క్వింటల్ కి రూ.2183 చెలించనున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సారయ్య తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

# డిసిసిబి అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది

## డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మనోహర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6. ( క్విక్ టుడే ) :**
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు గత నాలుగేళ్లలో అనూహ్యామైన రీతిలో1400 కోట్లు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం బ్యాంకులో జరిగిన పాలకవర్గ సమావేశం లో డీసీసీబీ సీఈవోగా పదవి విరమణ పొందిన మదన్ మోహన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో వినియోగదారులకు సభ అందించడంలో నిరంతరం కృషి చేస్తామని అన్నారు ఫిబ్రవరి 20 నూతన డిసిసిబి పాలకవర్గం ఏర్పడిందన్నారు. డీసీసీబీ పాలకవర్గం ఏర్పడి 4వ ఆర్థిక సంవత్సరం ముగిసిందని, ఈ నాలుగేళ్లుగా బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. పాలకవర్గం మొదటి ఆర్థిక సంవత్సరంలో ఆడిట్ రిపోర్ట్ ప్రకారం బ్యాంకు రూ.11 కోట్ల ప్రాఫిట్ పొంది 4 శాతం ఎన్పీఏ లో నిలిచిందన్నారు. రెండవ ఆర్థిక సంవత్సరంలో రూ.17 కోట్ల ప్రాఫిట్ తో 3.2 ఎన్పీఏ సాధించగా మూడవ ఆర్థిక సంవత్సరంలో గ్రాస్ ప్రాఫిట్ రూ. 21.33 కోట్లు సాధించి 2.06% ఎన్పీఏ లో నిలిచిందన్నారు. ఇకపోతే ఈ ఏడాది నాలుగవ ఆర్థిక సంవత్సరంలో రూ. 30 కోట్ల 16 లక్షల గ్రాస్ ప్రాఫిట్ తో 1.83% ఎన్పీఏ సాధించి గణనీయమైన అభివృద్ధి పథంలో నిలిచిందన్నారు. ఇకపోతే పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో బ్యాంకు డిపాజిట్లు రూ.370 కోట్లు



ఉండగా గత ఏడాదికి రూ. 562 కోట్లకు చేరగా ప్రస్తుతం రూ. 674 కోట్ల డిపాజిట్లను పొందడం జరిగిందన్నారు. బ్యాంకు ప్రారంభమై 103 సంవత్సరాల కాలంలో రూ. 900 కోట్ల బిజినెస్ ఉండగా ప్రస్తుతం రూ. 2300.39 కోట్లకు చేరిందని, ఈ 4 ఏళ్లలోనే రూ. 1400 కోట్ల గ్రాస్ ప్రాపర్టీ సాధించడం జరిగిందన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో అన్ని విభాగాలలో గతంలో కంటే చాలా మెరుగ్గా నిలవడం జరిగిందని, బిజినెస్ డిపాజిట్లు, గ్రాస్ ప్రాపర్టీ, ఎన్పీఏ పర్సంటేజ్ అన్నింటిలో మెరుగ్గా కనిపించిందన్నారు. గోల్డ్ లోన్ల విషయంలో కూడా బ్యాంకు జీరో ఎన్పీఏ కి రావడం శుభ పరిణామం అన్నారు భవిష్యత్తులో బ్యాంకు అభివృద్ధికి, కష్టమర్లకు సేవలు అందించడంలో నిరంతరం ముందుంటామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ శంకర్ రావు, వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, డైరెక్టర్లు పల్లా ప్రవీణ్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, అందెం లింగం, గుడిపాటి సైదులు, సైదయ్య, వీరస్వామి, అంజయ్య, జయరాములు తదితరులు ఉన్నారు.

# వందరోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారు

**నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి**

**మొద్దు ప్రభుత్వన్ని నిద్ర లేపడానికి రైతు దీక్షలు చేస్తున్నాం**

**మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 6. (క్విక్ టుడే) :**
వందరోజుల కాంగ్రెస్ ఫారం లో 200 మంది రైతులు చనిపోయారని , వారి కుటుంబాలను ఏ మంత్రి పరమర్శించ లేదని జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.
శనివారం నల్లగొండ గడియారం సెంటర్ లో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు.. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో.. రైతు దీక్ష జరిగింది ఈ దీక్షలో నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా బండ నరేందర్ రెడ్డిమాట్లాడుతూ ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదుఅన్నారు . కరెంటు లేదు, నీళ్లు లేవు. కన్నీళ్లే మిగిలాయిఅన్నారు. నల్లగొండమాజీశాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మొద్దు ప్రభుత్వాన్ని నిద్ర లేపడానికి రైతు దీక్షలు చేస్తున్నామన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలని కోరారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు, చిల్లర మాటలు మాని, రైతులను కాపాడాలి. మమ్మల్ని తిట్టండి కానీ రైతులను ఆదుకోండి అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి. 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు అన్నారు. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్న బీజేపీ కూడా మాట తప్పింది అన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ రైతులు దగ్గరికి వస్తున్నాడు కాబట్టి బీజేపీకి రైతులు ఇప్పుడు గుర్తొస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతులను ఆదుకోవాలి. వడ్ల కొనబోమని చెప్పింది బీజేపీ



కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్కు అధికారంలోకి వచ్చాక కళ్లు నెత్తుకెక్కాయి. రైతుబంధు పడలేదంటే చెప్పుతో కొట్టమన్నడు కోమటిరెడ్డి అని విమర్శించారు. మీతో చెప్పుతో కొట్టించుకోవడానికి మిమ్మల్ని గెలిపించింది? అన్నారు. కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదు అన్నారు . కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చింది అన్నారు . పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారు అన్నారు . మాట తప్పిన మీకు మళ్లీ మేనిఫెస్టో పెట్టే నైతిక అర్హత లేదు అన్నారు. రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది అన్నారు . రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం అన్నారు. ఈ రైతు దీక్ష కార్యక్రమంలో కనగల్ ఎంపీపీ కరీమ్ పాషా,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కొండూరి సత్యనారాయణ,బకరం వెంకన్న,కాంచనపల్లి రవీందర్రావు,ప్రముఖ కవి గాయకుడు చింతల యాదగిరి,కౌన్సిలర్ లు, యామా కవితా దయాకర్ మారగోని గణేష్,నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కనగల్ నల్గొండ తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు.. అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆలకుంట నాగరత్నం రాజు..పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు, తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్లు,తవిటి కృష్ణ,కందుల లక్ష్మయ్య, సుంకిరెడ్డి వెంకటరెడ్డి..పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, దొంతం ఇంద్ర సేనారెడ్డి,రైతుబంధు జిల్లా కమిటీ మాజీ సభ్యురాలు వనపర్తి జ్యోతి.. నల్గొండ కనగల్ మహిళా అధ్యక్షురాలు.. కొప్పు విమలమ్మ మర్రి రేణుక, కంచర్ల విజయ రెడ్డి పలువురు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# వీటీ కాలనీలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6.(క్విక్ టుడే) :**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా స్థానిక వీటి కాలనీలో బిజెపి సీనియర్ నాయకులు మిరియాల సత్యనారాయణ పార్టీ జండా ఆవిష్కరించారు . అనంతరం
భారతీయ జనతా పార్టీ టిఫిన్ బైటాక్ లో భాగంగా శనివారం స్థానిక హైదరాబాదురోడ్ లోని నల్గొండ పబ్లిక్ స్కూల్ పోలింగ్ కేంద్రం, కాకతీయ డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రం, బూత్ నంబర్స్ 106,107,108 ,109,114,115, 116,117 బిజెపి నాయకుల టిఫిన్ బయటకు ఉదయం స్థానిక బిజెపి నాయకులు బండారు ప్రసాద్ గృహంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మధగాని శ్రీనివాస్ గౌడ్ . పార్లమె ంటు కన్వీనర్ బండారు ప్రసాద్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్సు మిర్యాల సత్యనారాయణ , రావిరాల వెంకట్ , సీనియర్ నాయకు లు కొప్పు యాదన్న , మహిళా నాయకురాలు కొప్పు జయశ్రీ , బూత్ అధ్యక్షులు పవన్ కుమార్ , భూతరాజు విశ్వనాథ్ , కర్నాటి విష్ణు , పాలకురి బాలరాజు పాల్గొనడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, బండారు ప్రసాద్ మాట్లాడుతూ నల్గొండ పబ్లిక్ స్కూల్లో, కాకతీయ డిగ్రీ కళాశాల బూతులలో ఉన్నటువంటి బూతులలో 370 ఓట్ల కు అధికమించి ఓట్లు వచ్చే విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అదేవిధంగా మైక్రో డొనేషన్స్ నమో యాప్ ద్వారా కేంద్ర పార్టీకి పంపియాలని అదేవిధంగా లాభార్దిల లిస్టు తీసుకుని లభార్ది ల ఇంటికి వెళ్లి మోడీ కి మద్దతు కోరాలని తెలియజేశారు . ఈ యొక్క సమావేశంలో బిజెపి పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న మిరియాల సత్యనారాయణ ను , కొప్పు యాదన్న ను ,కార్యకర్తలు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ యొక్క సమావేశంలో బూత్ అధ్యక్షులు కార్యదర్శులు ఆ పై స్థాయి నాయకులు పాల్గొనడం జరిగింది. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బూత్ నుంచి 370 లను మంచి ఓట్లు సాధించాలని లక్ష్యంతోటి బిజెపి ముందుకు సాగుతుంది. మన యొక్క బూత్ లలో ఆ లక్ష్యాన్ని అధిగమించాలి ముఖ్యంగా దేశంలో ఈసారి 400 సీట్లు బిజెపి లక్ష్యంగా ప్రజా మద్దతు కోరుతున్నది ఆ 400 సీట్లలో నల్లగొండ కూడా ఉండే విధంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని తెలియ చేయటం జరిగినది.



# కష్టాలలో ఉన్న రైతులను ఆదుకోవాలి

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు రైతు దీక్షలు**

**తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే రేగా**



**పినపాక, ఏప్రిల్ 6 (క్విక్ టు డే న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రైతులు పడుతున్న అవస్థలు వర్ణాతీతం అని కష్టాల్లో ఉన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం మణుగూరు పట్టణంలో ఒక్కరోజు రైతు దీక్షల కార్యక్రమం గురించి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి, అందులో ఏ ఒక్క హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 4 నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోగా, రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో తెలంగాణలో ఇప్పటివరకు 209 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరులో ఒక రోజు రైతు దీక్షలు చేపట్టి అనంతరం మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డికి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోశం నరసింహారావు. మణుగూరు కో ఆప్షన్ సభ్యులు జావిద్ పాషా, అప్పారావు, నాగేశ్వరావు, యాదగిరి గౌడ్,పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవం త్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లోకి తిరిగితే.. సీఎం రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతు న్నారు. కాంగ్రెస్ హామిలను నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ఆవేదన చెందుతున్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని అడిగితే ఎన్నికల కోడ్ ఉందని అంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాలి. మేము కూడా ఉత్తరం రాస్తాం. కరువు వస్తే మమ్మల్ని తిడుతారా.? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది 14 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. 'అప్పుడు వర్షాలు పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు వర్షాలు పడలేదని అంటున్నారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ.7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ డబ్బులు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఆపింది. ఇప్పుడు ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితే ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. 'డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరఫున కొట్లాడకుండా ఆగుతామా?. వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలి. రైతు భరోసా, రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటెయ్యండి. రాని వాళ్లు మాకు ఓటెయ్యండి. హామిలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత ఉంది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. హామిలపై సర్కారును నిలదీద్దాం. 420 కాంగ్రెస్ హామిలను ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. 30 వేల ఉద్యోగాలు ఇచ్చా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి.. మీ ప్రభుత్వం వచ్చాక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. ఈ రోజు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. ప్రభుత్వం నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు

అలాగే.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు కనీసం వేతనం రోజుకి రూ.400 అందిస్తామని చెప్పారు. భారత్‌లోనే ప్రముఖ కంపెనీ ఓనర్లలో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లేరని.. అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యం ఉండాల్సినంత లేదని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో కూడా సర్వే చేసి.. భారత్‌లోని ధనం ఎవరి దగ్గర ఉందో బయటపెడతామని అన్నారు. ప్రజల హక్కులను ప్రజలకు తప్పకుండా అందించి తీరుతామని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తెలంగాణతో తనకున్నది రాజకీయ సంబంధం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కుటుంబ సంబంధం అన్నారు. తెలంగాణ ప్రజలు విద్వేషాల బజార్లో ప్రేమ దుకాణాలను తెరిచారు. జీవితాంతం మీకు అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్నా. రాష్ట్రం నుంచి చిన్న పిల్లోడు నన్ను పిలిచినా ఇక్కడికి వస్తాను. తెలంగాణ కొత్త రాష్ట్రం. కాంగ్రెస్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. మేడ్ ఇన్ చైనా కంటే.. మేడ్ ఇన్ తెలంగాణ అనే వ్యవస్థగా మారాలి' అని రాహుల్ అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామిలను అమలు చేసినట్లుగానే.. జాతీయస్థాయిలోనూ కచ్చితంగా అమలుచేసి తీరుతామని రాహుల్ గాంధీ అన్నారు. కొన్ని నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలోనే గ్యారంటీ కార్డు విడుదల చేశాను. రూ.500 సిలిండర్, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి, గ్యారంటీలు ఇచ్చాం. వాటిని అమలు చేస్తున్నాం. ఈ సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఇప్పటికే 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశాం. మరో 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. ప్రజల హృదయాల నుంచి పుట్టిందే మా గ్యారంటీల పత్రం. జాతీయ మేనిఫెస్టోలో 5 గ్యారంటీలు ఉన్నాయి. విద్యావంతులైన యువకులకు సంవత్సరం శిక్షణతోపాటు నెలకు రూ.8,500 ఇస్తాం. మహిళా న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తాం. వాటిని నేరుగా బ్యాంకులోనే జమ చేస్తాం. ఇది ఓ విప్లవాత్మక పథకం. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ.లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదని అన్నారు. మోదీ ప్రభుత్వం ధనవంతులకే రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతుకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర ఇస్తాం. జాతీయస్థాయిలో కనీస వేతనం రూ.400కి పెంచుతాం. ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచుతాం. దేశంలో 50శాతం జనాభా బీసీలుండగా... 8శాతం ఎస్టీలు, 15శాతం మంది మైనార్టీలు ఉన్నారు. మొత్తంగా 90శాతం పేదలే ఉన్నారు. దేశంలో ఏ సంస్థలో చూసినా ఈ 90శాతం మంది కనిపించరు. దేశంలోని 90 మంది ఐఏఎస్ అధికారులు ఉంటే ముగ్గురే బీసీలు. జనాభాలో ఓబీసీలు 50శాతం.. ఐఏఎస్‌ల్లో ఓబీసీల వాటా 3 శాతం మాత్రమే అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని, ఇదే పార్టీ అభిమతమని చెప్పారు. మోదీ వద్ద ధనం, సీబీఐ, ఈడీ ఉంటే.. కాంగ్రెస్ వద్ద ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయన్నారు. గత సీఎం కెసిఆర్ ఎలా పనిచేశారో మీ అందరికీ తెలుసు. వేల ఫోన్లు ట్యాప్ చేయించారు. రెవెన్యూ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను దుర్వినియోగం చేశారు.

# కార్మిక హక్కులను రక్షించుకుందాం

**మనువాద బిజెపిని ఓడిద్దాం**

**సామాజిక సంఘీభావ వారోత్సవాలు ప్రారంభం**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6. (క్విక్ టుడే) :**

అమరవీరుల స్ఫూర్తితో మనువాద బిజెపిని ఓడించి, కార్మిక హక్కుల రక్షణ కోసం కార్మిక వర్గం ఏకం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ బీటీ రణధీవే 34వ వర్ధంతి సందర్భంగా నల్గొండ పట్టణ హమాలీ యూనియన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 6 బీటీ రణధీవే వర్ధంతి ,ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి ,ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, ఇ సందర్భంగా మహనీయుల మాసంగా ఏప్రిల్ నెల ను సామాజిక అనిచివేతకు గురవుతున్న అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక సంఘీభావ ఉద్యమాల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడం కోసం సామాజిక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే ముంబైలో జన్మించారు. బ్రిటిష్ ప్రభుత్వం పైన, ముంబైలో టెక్స్టైల్ ,కంపెనీల లో కార్మిక హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పైన కార్మికులను ఐక్యం చేసి చివరి వరకు పోరాటం చేసిన మహా మేధావి అని అన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని, నిరుద్యోగం మీద, కార్మిక వర్గం పోరాటం చేయాలని, మహిళలకు సమాన వేతనం కల్పించే విధంగా ఐక్య పోరాటాల వారధిగా సిఐటియు నిర్మాణంలో అగ్రగన్యుడని కొనియాడారు . స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి రైల్వే సమ్మెను నడిపి రైల్వే కార్మికుల కోసం పోరాటాలు చేసి నా మహా వ్యక్తి అని మరియు కమ్యూనిస్టు పార్టీ రెండో మహాసభలో కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మహ నాయకుడని వారి ఆశయా సాధన కోసం కార్మికులను ఐక్య చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి ,పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఔరేశు మారయ్య, కార్యదర్శి కాడింగ్ రవి, వీరయ్య, బక్కయ్య, నాగరాజు, వెంకన్న ,సతీషు , అశోక్, నరసింహ కార్మికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను తొక్కినట్లే..బిజెపిని తొక్కుతాం

పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఎలా ఓడించారో.. బీజేపీని అలాగే ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని.. జూన్ 9న ఢిల్లీలో ముువ్వన్నెల జెండా ఎగరాలని అన్నారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని.. వారి కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని పేర్కొన్నారు. 'కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో వందేళ్ల విధ్వంసం సృష్టించారు.

వారు ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటాం అని కేసీఆర్ అనుకుంటున్నారు. అలా ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు.. రేవంత్ రెడ్డిని. ఎలా పడితే అలా మాట్లాడితే కేసీఆర్ ను జైల్లో పెడతాం. ఆయనకు చెర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపించడం ఖాయం. నువ్వు పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టివ్వలేదు. నేను మాత్రం నీకు తప్పకుండా చెర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తా. ఆయన కాలు విరిగింది. కూతురు జైలుకెళ్లారని జాలి చూపించాం అన్నారు. బిడ్డ, కొడుకు, అల్లుడు, ఆయన అందరూ కలిసి ఉండేలా ఇల్లు కట్టిస్తానని అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని కేసీఆర్‌కు రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. కరీంనగర్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి భాష ఇలాగే ఉంటుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే కేసీఆర్ బయట తిరగలేరని తీవ్రంగా హెచ్చరించారు. కేసీఆర్‌కి కష్టం వచ్చిందని మానవత్వంతో మౌనంగా ఉన్నామన్నారు.

## సిబిఐకి అనుమతిపై కోర్టులో కవిత సవాల్

**న్యూఢిల్లీ,ఏప్రిల్6:** భారాస ఎమ్మెల్సీ కవిత దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతివ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరింది. దీంతో ఈ నెల 10 వరకు సమయం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 10న చేపట్టనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి శుక్రవారం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

## మేము ప్రతిష్టాత్మక

ఆనందంగా ఉన్నారా లేదా అని ప్రజలను అడిగారు ప్రధాని మోదీ. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. నిర్మాణం పక్కన పెడితే ప్రాణప్రతిష్ఠ రోజు హాజరుకాలేదన్నారు. ఈ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వల్ల మీ మనసుకు శాంతి చేకూరిందా లేదా అని అడిగారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు హాజరైతే వారిని దూరం పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇది శాంతి చూకూరుస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో శ్రీరామ చంద్ర ప్రభువును అనాదిగా పూజిస్తూ వస్తున్నామని, ఎవరైనా ఇతరులు పలకరిస్తే కూడా రాం రాం అని వినయంగా సమాధానం ఇస్తామని చెప్పుకొచ్చారు. అలాంటిది కాంగ్రెస్ రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కాకపోవడంపై చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ వల్ల అభివృద్ధి మొత్తం వెనుకకు వెళ్లిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నడూ పేదల, అట్టడుగువర్గాల శ్రేయస్సు గురించి.. యువకుల గురించి ఆలోచించలేదన్నారు. 100 ఏళ్ల భారతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రధాని పదవిని పౌరులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.

## మండుటెండల్లో చల్లటి వార్త

**రెండ్రోజుల్లో అక్కడక్కడా వర్షాలు**

**వాతావరణశాఖ వెల్లడి**

**హైదరాబాద్,ఏప్రిల్6:** ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో రాగల రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, జగితాల్య, రాజన్న సిరిసిల్ల, కీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులుంటాయని చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రాత్రిపూట వేడిగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వివరించింది.

## దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు

తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరి స్తున్నారని, ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోకు 'న్యాయ్ పాత్ర' అనే పేరుపెట్టిందని, ఇది ఎంతమాత్రం ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రకటనల జాబితా ఎంతమాత్రం కాదని, న్యాయం కావాలని కోరుకుంటున్న దేశప్రజల వాణి అని అన్నారు.

## కెసిఆర్ చేసిన ద్రోహానికి....

చేయలేదని విమర్శించారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ డిజైన్ మార్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. వరద కాల్వలు ఎండిపోవడానికి అప్పటి భారాస ప్రభుత్వమే కారణమని, నిపుణుల అభిప్రాయం మేరకే ప్రాజెక్టులపై ముందుకెళ్తామని అన్నారు. కృష్ణా జలాలను ఏపీ సీఎం జగన్ తీసుకుపోతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారని ఆరోపించారు. రూ.90 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టు కట్టలేకపోయావు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో ఉరిశిక్ష వేస్తారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో వారం వారం సమీక్షిస్తున్నాం. వారి ఇబ్బందులను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. 26 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ పొగరు వల్లే భారాసకు అతి తక్కువ సీట్లు వచ్చాయని విమర్శించారు. ఆయన మాటలను ప్రజలు ఇంకా నమ్మే పరిస్థితి లేదన్నారు.

## బిఆర్ఎస్‌లో ఇక ఎవరూ మిగలరు

**ఆ పార్టీ ఖేల్ ఖతం అన్న ఉత్తమ్**

**హైదరాబాద్,ఏప్రిల్6:** తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా?' అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నావ్ అని ప్రశ్నించారు. 'మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు' అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఇక ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే ఇక కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టేనని ఉత్తమ్ మాటలను బట్టి అర్థం అవుతోంది.

## తుక్కుగూడ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

**హైదరాబాద్,ఏప్రిల్6:** తెలంగాణలో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్ లో 6 గ్యారంటీలు ప్రకటించిన తుక్కుగూడలోనే కాంగ్రెస్ మరో సభ నిర్వహిస్తోంది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసేందుకు అంతా సిద్ధం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి విమానంలో శంషాబాద్ చేరుకున్నారు. ఎయిర్

పోర్ట్ నుంచి బయలుదేరి కాంగ్రెస్ తుక్కుగూడలో నిర్వహిస్తోన్న జన జాతర సభకు రాహుల్ గాంధీ హాజరయ్యారు. తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు శంఖారావం పూరించారు. సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోను రాహుల్ గాంధీ విడుదల చేశారు. ఇందులో రాష్ట్రానికి సంబంధించి 23 అంశాలను పేర్కొన్నారు. తెలుగులో వీటిని ముద్రించారు. సిఎం రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీధర్ బాబు తదితరుల సమక్షంలో దీనిని విడుదల చేశారు. తుక్కుగూడ సభకు భారీగా జనం హాజరయ్యారు.

# బలమైన విపక్షం కూడా అవసరమే!

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా...ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఎ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్‌గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్శణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహిం చలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీ ఆడింది ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోడీకి ఏర్పడింది. దీంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడింది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి. కాంగ్రెస్ ఈ అవకాశాలన్నీ వినియోగించు కోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. ఈ సమస్యలన్నీ ఎన్నికల ముందు చర్చించాల్సి ఉంది. అనేకానేక సమస్యలను ప్రస్తావించాల్సి ఉంది. విపక్షాలు కనీసం తమ ఎన్నికల ఎజెండాలో వీటిని పెట్టాలి. ప్రజలైనా ఆలోచన చేస్తారు. అప్పుడైన కొంత మేర అధికార బిజెపిలో కదలిక వస్తుందేమో చూడాలి.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

## షాడో అధ్యక్షుడిగా నేతలను శాసిస్తున్న రాహుల్
## రాహుల్ సూచనలతోనే రానున్న ఎన్నికలపై వ్యూహం



**న్యూఢిల్లీ,ఏప్రిల్6:** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా.. పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది.దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

# 94శాలం మందికి పెన్షన్ పంపిణీ

## పెన్షన్ పంపిణీలో నేతల రాజకీయాలు స్వార్థపూరిత చర్యలకే ప్రాధాన్యం

**అమరావతి,ఏప్రిల్6:** రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాటికి సామా జిక భద్రతా పింఛన్ల పంపిణీ 94 శాతం లబ్ధిదారులకు అందజేశామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించి రూ.1,847.52 కోట్లు నగదును పింఛనుదారులకు అందజేశా మన్నారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి పింఛను దారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు పింఛన్ల పంపిణీ పక్రియను 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు పింఛనుదార్లను తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడందారుణం.. ఃూష్ట్రంలో ప్రతి అంశాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం అటు ఎన్‌డిఎ కూటమి, ఇటు వైఎస్‌ఆర్‌సిపిలకు నిత్యకృత్యంగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రజల ప్రయోజనాలు రక్షించాలి తప్ప తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఈ విధంగా వాడుకోవడం తగని పని. మిగిలిన లబ్ధిదార్లకు పింఛన్లు ఇంటివద్దనే అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువ డనున్నందున అప్పటి వరకు ఎన్నికల కోడ్ అమలులో వుంటు ంది కనుక వచ్చే రెండు నెలల పింఛన్లు అందరు లబ్ధిదార్లకు ఇంటివద్దనే అందజేసేందుకు నిర్ణయించాలి. అందుకు ఎన్నికల కమిషన్‌తో సహా ఏయే సంస్థల అనుమతులు, సమ్మతులు అవసరమో వాటిని ఇప్పుడే పొందాలి. పేదలు మళ్లీ మళ్లీ బాధలనుభవించే పరిస్థితి రాకూడదు. పింఛను తీసుకుందామని పండు ముదుసలులు మండుటెండల్లో క్యూ లైన్లలో నిలబడి ఆ సొమ్ము పొందకుండానే రాష్ట్రంలో ఏడుగురు తనువు చాలించడం అత్యంత విచారకరం. ప్రతి నెలా ఒకటో తారీఖున లబ్ధిదార్ల ఇంటివద్దకే పింఛను సొమ్మును గడచిన నాలుగేళ్లకు పైగా గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్లు అందజేస్తూ వున్నారు. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయరాదంటూ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ రాష్ట్ర హైకోర్టు లో వ్యాజ్యం దాఖలు చేయడంతో ఈ సమస్య ముందుకొచ్చింది. పింఛను వలంటీర్లు కాకుండా ప్రభుత్వో ద్యోగులే అందజేయాలని ఎన్నికల కమిషన్ మార్చి 30న ఉత్తర్వులిచ్చింది. సచివాలయ ఉద్యోగులతోనే వికలాంగులు, అనారోగ్యంతో వున్నవారు, వీల్‌ఛైర్‌కు పరిమితమైనవారు వగైరా లకు ఇంటివద్దనే అందజేస్తామని మిగతా వారంతా సచివాల యాలకు వెళ్లి సొమ్ము తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగేళ్లకు పైగా ఇంటివద్దనే పింఛను పొందుతున్న పేదలు మండుటెండలో సచివాలయాలవద్ద రోజుల తరబడి పడిగాపులు పడవలసిరావడం బాధాకరం. ఆ రెండు పార్టీల ప్రయోజనాల కోసం మంట రాజేసి వికలాంగులు, వృద్ధులు మహిళలను సమిధలు గావించడం దారుణం. గ్రామాల్లో సచివాలయ, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు, పట్టణాల్లో మునిసిపల్ ఇంకా ఇతర శాఖల ఉద్యోగులు తగినంత సంఖ్యలో ఉన్నారు. వారికి బాధ్యతనిచ్చి వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేసే స్కీం వర్కర్ల సహాయం తీసుకుంటే లబ్ధిదార్ల ఇంటికి వెళ్లి పింఛన్లు ఒక్క రోజులోనే అందజేయవచ్చు. కానీ ప్రభుత్వం అలాగాకుండా కేవలం వికలాంగులు, రోగులకే ఇంటివద్ద పింఛనులనీ మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లవలసిందేనని నిర్ణయించింది. దాంతో వృద్ధులు ఎండల్లో కష్టాలు పడడం, కొందరు ఆసుపత్రులపాలు కాగా ఏడుగురు మరణించారు. ఆయా సచివాలయాల పరిధిలో చెల్లించవలసిన సొమ్ము కూడా సంబంధిత ఉద్యోగుల ఖాతాలకు సకాలంలో జమ కాకపోవడం, అయినచోట కూడా అవసరమైనంత కాకుండా కొంత కొరవ పడడం మరిన్ని ఇబ్బందులకు కారణమైంది. మొత్తంగా చూస్తే హైకోర్టు ఉత్తర్వులిచ్చిన వెంటనే తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నది స్పష్టం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదార్ల ఇంటివద్దకు చేర్చడం గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్ల ప్రధాన బాధ్యత. పథకాలకయ్యే ఖర్చు, వలంటీర్ల పారితోషికం అంతా సర్కారు ఖజానాదే. ప్రభుత్వాన్ని ఏ పార్టీ నడిపినా వలంటీర్ వ్యవస్థ తటస్థంగా, పక్షపాత రహితంగా ఉండాలి. కాని ప్రభుత్వం ఆది నుండీ వారిని రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం తగని పని. ప్రభుత్వంలో భాగమైన వలంటీర్ల వ్యవస్థను తటస్థంగా ఉంచేలా ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టడం అవసరం. రెండు ప్రధాన పక్షాలూ వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తా మనే చెబుతున్నాయి కనుక భవిష్యత్తులో అది పటిష్టంగా అమలు కావాలంటే తటస్థ స్వభావం ఒక తప్పనిసరి లక్షణంగా ఉండాలి.

# ట్యాపింగ్ కేసులో ఇరికించాలని చూస్తున్నారు

## జైలుకు పంపినా కాంగ్రెస్‌లో చేరేది లేదు
## బిఆర్‌ఎస్‌ను టిఆర్‌ఎస్‌గ ఆమార్చే యోచన
## పాలకుర్తి రైతు ధర్నాలో ఎర్రబెల్లి వ్యాఖ్యలు

**పాలకుర్తి,ఏప్రిల్6:**కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రలు చేస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించి జైలుకు పంపే ప్రయత్నం చేస్తున్నారు. పాలకుర్తి రైతు దీక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను జైలుకు పోతే పోతా.. కానీ పార్టీని మారే ప్రసక్తే లేదని ఎర్రబెల్లి తేల్చిచెప్పారు. జీవితాంతం బిఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానని అన్నారు. హామీల అమలు అడిగితే కేసులతో భయపెడుతున్నారని మండిపడ్డారు గతంలో రైతుల కోసం మూడు సార్లు పోలీసులతో దెబ్బలు తిన్నాను. జైలుకు పోయాను అని ఆయన గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదు. పదవుల కోసం పార్టీలు మారిన వ్యక్తి.. నాలుగు సార్లు చిత్తుచిత్తుగా ఓడిన కడియం శ్రీహరి తనపై విమర్శలు చేయడం సరికాదన్నారు. తన 40 ఏండ్ల రాజకీయ అనుభవంతో చెబుతున్నా.. కడియం కావ్య చిత్తుచిత్తుగా ఓడబోతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని టీఆర్‌ఎస్‌గా మార్చే ఆలోచన చేస్తున్నామని ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. పాలకుర్తి మండల కేంద్రం రాజీవ్ చౌరస్తాలో ఎండిన పంటలకు మద్దతుగా రైతుల మహా ధర్నాలో ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్‌ను తిరిగి టీఆర్‌ఎస్‌గా మారుస్తామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌పైనే పోటీ చేస్తానని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మారుతుందని సంకేతాలు ఇచ్చారు. ఈ దిశగా బీఆర్‌ఎస్ అధినాయకత్వం కసరత్తు చేస్తోందంటూ కొంత కాలంగా ఊహాగానాలు వినవస్తున్నాయి. ఎర్రబెల్లి వ్యాఖ్యలతో అది నిజమేనని తేలింది. బీఆర్‌ఎస్గా పేరు మార్చాక తెలంగాణలో అధికారం కోల్పోవడం, రాష్ట్రంలో రోజురోజుకూ పార్టీ గ్రాఫ్ తగ్గుతున్న నేపథ్యంలో పేరు మార్పుపై అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ పార్టీగా ప్రారంభమైన టీఆర్‌ఎస్‌ను.. బీఆర్‌ఎస్‌గా మార్చాలని ఎవరు చెప్పారు తెలంగాణ ఆత్మగా చెప్పుకొనే పార్టీ పేరును ఎవరినీ అడగకుండా ఎలా మార్చారు? పేరు మార్చడం వల్లే
కొంతకాలంగా పార్టీ గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయానికి కారణం కూడా అదే' అంటూ ఇటీవల బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించే సమావేశాల్లో కింది స్థాయి కార్యకర్తల నుంచి ఓ మోస్తరు నాయకుల వరకు అధిష్ఠానాన్ని నిలదీస్తూ వస్తున్నారు. దీంతో జనానికి పార్టీ దూరం కావడానికి ఇదే ప్రధాన కారణమని భావించిన అధిష్ఠానం.. పేరు మార్పే శరణ్యమని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన లేళ్ల



**జూలూరుపాడు :** వైరా నియోజకవర్గ%శీ% జూలూరుపాడు మండలం గంగారంతండ, గాంధీనగర్ గ్రామాలలో, పలు వివాహ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధు, ధరావత్ రాంబాబు , సాయిల కృష్ణయ్య , మల్లెల నాగేశ్వరావు, చంటి , గూగులోత్ బాలాజీ , కుర్ర సామ్య , ధరావత్ లాలూ, బానోత్ మంగోలాల్ , భూక్య ధర్మ , కుర్ర రవీందర్ , లకవత్ కళ్యాణ్ రాములు గ్రామస్తులు ,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ముఖ్యమంత్రి ఎవరు అంటే ఇంకా కేసీఆర్ అనే అంటున్నారు ప్రజలు



**దమ్మపేట: ఏప్రిల్ 6,** రైతులు ఇబ్బందీ పడుతూఉంటే కేసీఆర్ ధైర్యం చెప్పడానికి వెళ్తే ప్రస్తుత ముఖ్యమంత్రి క్రికెట్ చూస్తూ ఎంజాయ్ చేస్తున్నాడు. ప్రజా పాలన అంటే ఇదేనా?ప్రజలను గాలికి వదిలేసి దర్జాగా ఎంజాయ్ చేయడాన్ని ప్రజా పాలన అంటారా?కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అనేక జిల్లాల్లో పర్యటించి రైతులకు అండగా నిలిచారుమరి ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి ఎం చేస్తున్నాడు?వరి రైతులకు 500రు. బోనస్ వెంటనే ఇవ్వాలి.పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25వేల నష్టపరిహారం ఇవ్వాలి
సాగర్ ఎడమకాలువకు నీళ్ళు విడుదల చేసి చెరువులు నింపి ప్రజల నీటి సమస్య పరిష్కరించాలి. అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ పిలుపుమేరకు నేడు అశ్వారావుపేట ఎంఆర్ఓ కార్యాలయం వద్ద డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ గారికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఈ సందర్భంగా పలు నినాదాలు చేశారు.

# భారతీయ మతగురువు, యోగిసన్యాసి



**దమ్మపేట : ఏప్రిల్ 6,** శ్రీ వైష్ణవ మతం ఆధ్యాత్మిక ప్రసంగాలకుప్రసిద్ధకర్త, భారతదేశం మరియు అమెరికాలో ఆధ్యాత్మిక కేంద్రాలను నిర్వహించుతున్న పద్మభూషణ్ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జారె ఆదినారాయణ-వరలక్ష్మి దంపతుల ఆహ్వానం మేరకు గండుగులపల్లి లో ఎమ్మెల్యే ఇంటికి విచ్చేసిన స్వామివారు వారి కుటుంబానికి ప్రత్యేక పూజలను స్వామివారి దీవెనలను అందించిన అనంతరం నియోజకవర్గం నలుమూలలనుంచి వందలాదిగా తరలివచ్చిన భక్తులను అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని భోదించి, ఈ రాబోవు క్రోధి నామ తెలుగుసంవత్సరంలో ఎమ్మెల్యే తో పాటు వారి నియోజకవర్గ ప్రజలు భారతదేశం మొత్తం కూడా పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని వారి చల్లని దీవెనలను చిన్న జీయర్ స్వామి వారు అందించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ స్వామివారు వారి ఆహ్వానాన్ని మన్నించి వారి ఇంటి రావడం చాలా గొప్పగా ఉందని మా నియోజకవర్గం మొత్తం స్వామి వారి చల్లని చూపు ఉండాలని తెలియజేశారు.

# కోతుల వీరంగం

**వరంగల్ :** లోకల్ స్థానిక 32 వ డివిజన్ నందు బండి వారి వీధి అంబేద్కర్ భవన్ కోయవాడ ఈ ప్రాంతాల్లో కోతుల బెడద అధికంగా ఉండడంతో స్థానికులు ప్రజలు బయటకి రావాలంటే భయంతో జంకుతున్నారు మహిళలు వృద్ధులు చిన్న పిల్లలపై కోతులు దాడికి దిగుతుండడంతో స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్య తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నాను

# బక్క జడ్సన్ గృహనిర్బంధం

**హైదరాబాద్,ఏప్రిల్6:** కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత బక్క జడ్సన్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీని కలవడానికి వెళ్తున్న బక్క జడ్సన్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బక్క జడ్సన్ మాట్లాడుతూ.. తాను పార్టీ నుంచి కేవలం సస్పెండ్ మాత్రమే అయ్యాను. తాను ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకుడినేనని అన్నారు. తనను అడ్డుకోవడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తనను అరెస్టు చేయడం ఏంటో అర్థం కావడం లేదు. టీడీపీ నుంచి వచ్చిన వ్యక్తి సీఎం అయి ఇంకా మమ్మల్ని శత్రువులను చూసినట్టు చూస్తున్నాడని జడ్సన్ మండిపడ్డారు.

# మితిమీరుతున్న ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలను అరికట్టాలి

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ దోపిడీ దందాలు**
**100 కు 7రూపాయలు,10,000 వేలకు 12,000 వేల రూపాయలు, ఒక లక్ష కు 6500 రూపాయలని అధిక వడ్డీ లు గుంజుతున్న డైలీ వీక్లీ మంత్లీ ఫైనాన్స్ దందాలు ఆర్థిక దోపిడికి మానశిక హింసకూ గురి అవుతున్న ఏజన్సీ వాసులను పేదలను చిరు వ్యాపారస్తులను ప్రైవేటు ఉద్యోగస్తులను కాపాడాలి**
**ప్రజల వద్ద వ్యాపారస్తులు తీసుకునే వడ్డీ న్యాయబద్ధంగా ఉండాలి మీరు అత్యసకు పోయి అధిక వడ్డీ వసూలు చేస్తే మేము బాధితులను ఐక్యం చేసి పోరాటం చేస్తాం**
**అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రైవేటు వడ్డీ వ్యాపారలను కట్టడి చేయాలి**
**మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్**



**భద్రాచలం: ఏప్రిల్ 06** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ భద్రాచలం డివిజన్లో చర్ల దుమ్ముగూడెం భద్రాచలంలో ప్రైవేటు వ్యాపారస్తుల ఆగడాలు రోజురోజుకీ మితిమీరుతున్నాయని అన్నారు పట్టణ స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఈ వడ్డీదంతా కొనసాగుతుందని అన్నారు పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని వారి రక్తాన్ని ఈ వ్యాపారులు జలగల పీలుస్తున్నారని అన్నారు చిరు వ్యాపారస్తులైన తోపుడు బండ్ల చాటు చికెన్ చిల్లర దుకాణాలు ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగులనే లక్ష్యంగా చేసుకొని ఈ వ్యాపారం కొనసాగుతుందనీ అన్నారు తమ వద్దకు అప్పుకు వచ్చేవారి అవసరాలను బట్టి ఒక్కొక్కరికి ఒక్కొక్కలా వడ్డీ వసూలు చేస్తున్నారనీ చిరు వ్యాపారస్తులు తోపుడుబండ్ల నిర్వాహకులు ఏరోజుకారోజు జరిగే వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తుంటారు పెట్టుబడుల కోసం డైలీ ఫైనాన్స్ వారిని ఆశ్రయిస్తూ ఉంటారు ఉదయం 900 ఇస్తే సాయంత్రానికి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారు అంటే రోజుకి ఒక్కొక్కరిపై 100 రూపాయలు వసూలు చేస్తున్నారనేది అర్థమవుతుంది మరికొందరు 9000 రూపాయలు ఇచ్చి ఒక్క వారంలో పదివేల రూపాయలు రూపాయలు వసూలు చేస్తున్నారు దీన్నిబట్టి చూస్తే ఈ దందా ఏ స్థాయిలో జరుగుతుందనేది అర్థమవుతుంది సకాలంలో వడ్డీ అప్పు కట్టకపోతే వారి ఇంటిని భూమిని వాహనాలను తనకా పెట్టుకుంటున్నారు పోతున్న ఈ వ్యాపారం పూర్తిగా చట్ట విరుద్ధమైనటువంటిది అయినప్పటికీ ఇంత జరుగుతున్న అధికారులు ఏమి పట్టనట్టు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఇది అత్యంత ధారణంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పరిగణిస్తుంది వెంటనే అధికారులు స్పందించి చట్టం విరుద్ధంగా నడుస్తున్న ఈ ఫైనాన్స్ వడ్డీ వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు వడ్డీ వ్యాపారం న్యాయబద్ధంగా ప్రజల వద్ద వడ్డీని తీసుకోవాలని పిలుపునిచ్చారు లేనియెడల కచ్చితంగా బాధిత ప్రజల తరఫున పోరాటం నిర్వహిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు దాసరి సాయన్న కొండ కౌశిక్ చన్న0 మోహన్ రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసు నిందితుడికి టిక్కెట్ ఎలా ఇస్తారు

**బిజెపి దగా చేస్తున్నా ఎందుకు పట్టుకుని వేలాడుతున్నారు**
**ముస్లింలను మోసం చేసిన .జగన్, చంద్రబాబు**
**కడప ప్రచారంలో పిసిసి చీఫ్ షర్మిల**

**కడప,ఏప్రిల్6:** వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి సీఎం జగన్ టికెట్ ఎలా ఇస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడారు. వివేకా కేసులో అవినాశ్‌ను సీబీఐ నిందితుడిగా తేల్చిందన్నారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని కోరారు. హత్య రాజకీయాలను ప్రోత్సహించే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీబీఐ నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారని ప్రశ్నించారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. సీబీఐ విచారణ ఎందుకు వద్దన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నేరం చేయకపోతే విచారణకు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆక్షేపించారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించే వారికి బుద్ధి చెప్పాలని కోరారు. కడప ప్రజలకు అందుబాటులో ఉంటా.. వైఎస్సార్ లాగా సేవ చేస్తా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన జగన్.. ఒక్కటైనా నెరవేర్చారా?. ముస్లింల పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమే. స్థానిక ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ ఎ÷-లాంట్‌పై మాట్లాడలేదు. కడప ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా. వైఎస్సార్‌లా సేవ చేస్తానని షర్మిల అన్నారు.జగన్మోహన్ రెడ్డి బీజేపీకి బానిస షర్మిల అన్నారు. గోద్రాలో దాడులు జరిగితే జగన్ నోరు విప్పలేదని మండిపడ్డారు. బీజేపీ అంటేనే గిట్టని వైఎస్సార్ కు బీజేపీకి బానిస అయిన జగన్ వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు చేసిన జగన్ వారిని దారుణంగా మోసం చేశారని ఆక్షేపించారు. ఇమామ్ లకు రూ.15 వేలు వేతనం, ముస్లిం బ్యాంక్, చనిపోతే రూ.5 లక్షల బీమా వంటి ఎన్నో హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే వాటిని విస్మరించారని ఆరోపించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు ముస్లింల పక్షాన లేరన్న షర్మిల.. కాంగ్రెస్ మాత్రమే ముస్లింలకు భరోసా ఇస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందని వీళ్లు బానిసలు అయ్యారు. విభజన హామీలు ఒక్కటీ బీజేపీ నెరవేర్చలేదు, హోదాపై బీజేపీ మోసం చేసింది. వైఎస్సార్ బతికి ఉంటే కడప స్టీల్ ఎప్పుడో పూర్తి అయ్యేది. కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్ గా మార్చారు. మూడు సార్లు శంకుస్థాపన చేసి ఎంపీలు నిద్రపోతున్నారు. ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ గురించి మాట్లాడలేదు. కడప - బెంగళూర్ రైల్వే లైన్ వైఎస్సార్ ఆశయం. కానీ ఆ లైన్ ను జగన్ వద్దన్నారు.

# భారత్ ఎన్నికల్లో చైనా జోక్యం

## మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన

**న్యూఢిల్లీ,ఏప్రిల్6:** భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల పక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను (ఒఎ) అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది.ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది. తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే. వారిద్దరూ ఏఐతో ఎదురవుతున్న సరికొత్త సవాళ్ల గురించి చర్చించారు. 'ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోదీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఏఐ పెద్ద అవకాశమని.. అయితే సవాళ్లు ఉన్నాయని బిల్‌గేట్స్ హెచ్చరించారు.

# మా ఫోన్లూ ట్యాప్ అయ్యాయి

## మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఏప్రిల్6:** తెలంగాణలోఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్న సంగతి తెలిసిందే. తమ ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయంటూ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులు మొర పెట్టుకున్నారు. ఇప్పుడు తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తన ఫోన్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు వెల్లడించారు. గతంలో నా ఫోన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. నా ఫోన్ నుండి పొంగులేటికి ఫోన్ వెళ్లినట్లు, మాట్లాడినట్లు జరిగింది. దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేశాము. మా దగ్గర ఉన్న ఆధారాలు దర్యాప్తు అధికారులకు ఇచ్చాము. ఫోన్‌లు ట్యాప్ చేశారు అనే దానికి ఇది ఉదాహరణ. ఈ అంశంలో ఎవరిని వదిలేది లేదని మంత్రి స్పష్టం చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా జూపల్లి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం నాలుగు నెలలు అయిందని.. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నారన్నారు.

# ఉండి టిక్కెట్ ఎగరేసుకు పోయిన రఘురామ

**టిక్కెట్ కేటాయిస్తూ చంద్రబాబు నిర్ణయం**
**బాబు నిర్ణయంపై ఉండిలో టిడిపి శ్రేణుల నిరసన**

**భీమవరం,ఏప్రిల్6:** టీడీపీలో చేరిన రఘురామకృష్ణం రాజుకు టికెట్ ఖరారు అయ్యింది. చంద్రబాబు ఆయనకు ఉండి నియోజకవర్గాన్ని కేటాయించారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే చంద్రబాబు నిర్ణయంపై ఆగ్రహంగా ఉన్నారు. ఎంపీగా గెలిచి.. ఐదేళ్లపాటు వైసీపీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. తొలుత ఆయన ఎంపీగా పోటీ చేస్తారని భావించినా.. వీలు కాకపోవడంతో టీడీపీ నుంచి ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇదిలాఉంటే.. ఉండి నియోజకవర్గానికి తొలుత రామరాజు పేరును టిడిపి ప్రకటించింది. తాజాగా సమీకరణల నేపథ్యంలో ఆ టికెట్‌ను రామరాజుకు కాదని.. రఘురామకృష్ణం రాజుకు ప్రకటించింది టీడీపీ అధిష్టానం. 2019లో రఘురామకృష్ణం రాజు వైసీపీ నుంచి నరసపురం ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో వైసీపీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఏకంగా సొంత పార్టీ అధిష్టానంపైనే అనేక విమర్శలు, ఆరోపణలు చేశారు. దాంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది వైసీపీ అధిష్టానం. అయినప్పటికీ.. అటు పార్టీకి రాజీనామా చేయకుండా.. ఇటు వేరే పార్టీలో చేరకుండా ఉంటూ వచ్చారు. మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగనుండటం.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవడంతో రఘురామకృష్ణం రాజు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నాడు టీడీపీలో చేరారు. వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకు ఉండి నుండి టికెట్ కేటాయించటంతో టీడీపీలో అసమ్మతి సెగ రగిలింది. తనను కాదని రఘురామకు టికెట్ కేటాయించటంపై సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ కార్యకర్తలు చంద్రబాబు కాన్వాయ్ ని అడ్డుకొని నిరసన తెలియజేసారు .మంతెన రామరాజుకే టికెట్ కేటాయించాలని ఆందోళనకు దిగారు. రఘురామకు టికెట్ ఇవ్వటాన్ని సహించేది లేదని మండిపడ్డారు. మంతెన రామరాజును చంద్రబాబు నిండా ముంచారని అంటున్నారు ఆయన అనుచరులు. పార్టీలో చేరిన రఘురామకు 24గంటలు కూడా గడవక ముందే టికెట్ ఇచ్చి పార్టీని నమ్ముకొని ఉన్న మంతెనకు తీవ్ర అన్యాయం చేసారని మండిపడుతున్నారు కార్యకర్తలు.టీడీపీ నాయకులకు కాకుండా తన సొంత మనుషులకు,జనసేన, బీజేపీ నాయకులకే చంద్రబాబు టికెట్ ఇచ్చారని ఆరోపిస్తున్నారు. రఘురామకు టికెట్ అనౌన్స్ చేసిన వెంటనే నిరసన సెగ రాజుకున్న నేపథ్యంలో చంద్రబాబు పునరాలోచిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

# ఖమ్మంలో తేలని అభ్యర్థి

**కాంగ్రెస్ సీటు కోం నేతల్లో పోటీ**
**లెఫ్ట్ పార్టీలకు సీటు ఇచ్చే అవకాశం సున్నా**

**ఖమ్మం,ఏప్రిల్6:** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది తేలలేదు. అలాగే లెఫ్ట్ పార్టీలకు కూడా పొత్తులో ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్దంగా లేదు. దీంతో ఇక్కడ పోటీ రసకందాయంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లా ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా? ఉండవా అన్న చర్చ సాగుతోంది. పొత్తులు ఉంటాయిన అనుకుంటున్నా సిపిఎం మాత్రం ఒంటిరి పోరు చేస్తోంది. తెలంగాణలో వామపక్షాల పరిస్థితి ముందుగొయ్యి.. వెనక్కొస్తే నుయ్యి అన్నట్లు తయారైంది. వామపక్షాలకు ఒంటిరిగా పోటీ చేస్తే సీట్లు దక్కవని తేలిపోయింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ ఏం చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నాయి వామపక్షాలు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా.. వామపక్షాల్లో క్లారిటీ కరువైంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటాయా? లేక విడిగా పోటీ చేస్తాయా అనే దానిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీలకు కొంతమేర బలముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ.. కాంగ్రెస్ పొత్తుపెట్టుకొనన్నాయి. కొత్తగూడెం నుంచి కూనం నేని సాంబశివరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. సీపీఐ కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అటు సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైంది. అప్పటినుంచి తటస్థంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే ఆపార్టీ నేత సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. అటు ఇండియా కూటమి.. ఇటు రాష్ట్రంలో పొత్తులో భాగంకావడంతో సీపీఐ మాత్రం 5 ఎంపీ సీట్లు ప్రతిపాదన పెట్టింది. సీపీఐ అభ్యర్థనకు కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ ఉండటంతో పక్కనపెట్టింది. అదే ఖమ్మం సీటుపై వామపక్షాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపాదనలు పెట్టి రోజులు గడుస్తున్నా.. కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్తామని చెబుతున్నప్పటికీ.. వామ పక్షాలకు సీట్లు ఇచ్చే ఆలోచన మాత్రం చేయడం లేదు. గతంలో ఖమ్మం నుంచి సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఎన్నికయ్యారు. ఆతర్వాత పొత్తులో వివిధ పార్టీలకు మద్దతు తెలుపుతూ వస్తున్నారు. గతంతో పోలిస్తే ఉనికిని కోల్పోతున్నారు. అందుకే ఇతర పార్టీలు వామ పక్షాలకు సీట్లు ఇచ్చే విషయంలో ఆలోచిస్తున్నాయి. అయితే అటు సీపీఐ, ఇటు సీపీఎంకు చెందిన ఇద్దరు కార్యదర్శులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం.. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై స్తబ్దుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తుంది.

# కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణెళిశ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్6:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటిఒచింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణెళిష్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటన చేసింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే.సీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. గణెళిష్ ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కంటోన్మెంట్ అభ్యర్థిపై అనేక చర్చల అనంతరం చివరకు గణెళిష్ పేరునే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో శ్రీగణెళిశ్ ఇక్కడి నుంచే పోటీచేసి ఓడిపోయారు.

# తానూర్ ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే




**మార్చ్ 6 నిర్మల్ :**
నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలోని 1వ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఘనంగా(ఈసీసీఈ)ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ అనిత మాట్లాడుతూ పిల్లల శారీరక,మేదో వికాసము,భాష, నేర్చుకునే రీతులు,బడికి సంసిద్ధత వంటి అభివృద్ధి అంశాలపై తల్లులకు అవగాహన కల్పిస్తూ వారి పిల్లలు అభివృద్ధి పరిధిలోని అంశాలను ఎంతవరకు చేరుకోగలిగారు అని వివరిస్తూ సంబంధిత అభివృద్ధి కార్డును తల్లులకు అందించారు. అంగన్వాడి కేంద్రంలో ఆడుతున్న ఆటలు చదువు గురించి తెలియజేశారు, ప్రీస్కూల్ పిల్లలకు ప్రతి రోజు అంగన్వాడి కేంద్రానికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లలు,వారి తల్లులు పాల్గొన్నారు

# జనజాతర బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్



**ములకలపల్లి ఏప్రిల్ 16 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం మొలకలపల్లి మండల అధ్యక్షులు తాండ ప్రభాకర్ రావు హైదరాబాదు తుక్కుగూడ లో జరిగిన జనజాతర బహిరంగ సభలో అశ్వారావుపేట ఎమ్మెల్యేజారె ఆదినారాయణ అదేశాల మేరకు పాల్గొన్న ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి నాయకత్వంలో రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణా లో ప్రకటించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఎన్నికల మ్యానిఫెస్టో ఆవిష్కరించడం తెలంగాణ ప్రజల పట్ల ఉన్న నమ్మకాన్ని తెలియచేస్తున్నాయని తెలిపారు రాహుల్ గాంధీ నాయకత్వం లో దేశం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్ పాల్గొన్నారు.

# దివ్యాంగురాలకి చేయూత నిచ్చిన మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్



**మణుగూరు ఏప్రిల్ 6** భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు మండలం మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా....మణుగూరు మండలం, సమితి సింగారం పంచాయతీ, అశోక్ నగర్ కోర్టు వెనుక ప్రాంతానికి చెందిన..... నీలపు చూర్ణిక (మానసిక వికారంగురాలు) వీరిది అతి నిరుపేద కుటుంబం స్పందించిన మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నీలపు చూర్నిక (దివ్యంగురాలు) కుటుంబసభ్యులకు 3000/- రూపాయలు పై చదువుల కోసం అందచెయ్యడం జరిగింది....ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగ శ్రీనివాస్.... కార్యనిర్వాహక కార్యదర్శి చిందుకూరి ఏడుకొండలు.... సహాయ కార్యదర్శి మిట్టపల్లి గోపి... ఆర్గనైజింగ్ సెక్రటరీ రాబిన్ పిళ్ళై... అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్.... తదితరులు పాల్గొన్నారు

# పొంచి ఉన్న ప్రమాదం



**జూలూరుపాడు ఏప్రిల్,06:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలోని కూసి కుంట చెరువులో, ఒరిగిన విద్యుత్ స్తంభాలు, పొంచి ఉన్న ప్రమాదం విద్యుత్ సిబ్బంది, అధికారులు, ఒరిగిన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు, ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేసిన విద్యుత్ సిబ్బందికి పాపకొల్లు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడానికి కృషిచేసిన, తెలంగాణ చరిత్ర దినపత్రిక జూలూరుపాడు మండల రిపోర్టర్ బుడెన్ పాషా కు, తెలంగాణ చరిత్ర దినపత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ వన్నాల వెంకటరమణ (వివిఆర్) ఆధ్వర్యంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ





**వరంగల్ : ఏప్రిల్, 2024.** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ,రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బిజెపి నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో వరంగల్ కేయంసి జంక్షన్ దేశాయిపేట్ రోడ్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో వారు శ్యామా ప్రసాద్ ముఖర్జీ,దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటాలకి పూలమాల వేసి,అనంతరం డా.వన్నాల మరియు కాసు శిల్ప మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆవిర్భావం గురించి, అంచలు అంచలు ఏదిగిన విధానాన్ని సంశిప్తంగా వివరించారు. తధానంతరంతో కార్యాలయంలో బిజెపి పార్టీ శ్రేణులతో కార్యాలయం లో డాక్టర్ వన్నాల జెండా ఏగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వన్నాలతో పాటు కాసు శిల్ప, ముంద్రాతి వెంకన్న,తాబెటి వెంకట్ గౌడ్,జన్ను సుబ్రమణ్యం,విప్పా సుధాకర్,తోట సురేష్,గోవింద్ సింగ్,మల్లికార్జున,మరియు ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### మద్దుకూరు గ్రామంలో ఉత్సాహంగా రక్తదానం చేసిన దాతలు




**చంద్రుగొండ ఏప్రిల్ 6:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జేఎస్ఎఫ్ వ్యవస్థాపకులు పాస్టర్ కుంజ రామకృష్ణ తమ కుమార్తె జాయ్ జ్ఞాపకార్థం మొదలు పెట్టిన ఈ రక్తదాన శిబిరం విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ఆర్విఎం బ్లడ్ డొనర్స్ వ్యవస్థాపకులు కన్న సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో జేఎస్ఎఫ్ వ్యవస్థాపకులు పాస్టర్ కుంజ రామకృష్ణ మాట్లాడుతూ తమ కుమార్తె జాయ్ జ్ఞాపకార్థం జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించామని చెప్పారు. రక్తం అవసరం అయిన సందర్భంలో పేషంట్ యొక్క పరిస్థితి ఎలా ఉంటుందో తనకు అనుభవమేనని తన ఇరవై ఏళ్ల కిందటి అనుభవాన్ని దాతలతో పంచుకున్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం కోసం ముందుకు రావాలని ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు నిర్వహించి సమాజంలో తనవంతు సహాయం చేస్తానని చెప్పారు. ఆర్విఎం బ్లడ్ డొనర్స్ వ్యవస్థాపకులు కన్న మాట్లాడుతూ పాస్టర్ కుంజ రామకృష్ణ వారి కుమార్తె జాయ్ జ్ఞాపకార్థం జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ప్రశంసించారు. అలాగే ప్రతి ఒక్కరూ రక్తం అవసరమైన సందర్భంలో తమ బందువులు, స్నేహితుల్ని రక్తదానం చేయడం కోసం ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు పాస్టర్ కుంజ రామకృష్ణ వారి సతీమణి కృష్ణవేణి స్తానిక మద్దుకూరు యువత, ఆర్విఎం బ్లడ్ డొనర్స్ వ్యవస్థాపకులు కన్న మరియు ఇప్పటికే నలభై ఎనిమిది సార్లు రక్తదానం చేసిన నరేష్ సిరి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**
**ముస్లింల ఇఫ్తార్ విందులో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**



**మెదక్ :** ముస్లిం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మెదక్ పట్టణ క్రిస్టల్ గార్డెన్ లో ముస్లిం సోదరులకు మైనంపల్లి రోహిత్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి నీలం మధును మైనంపల్లి రోహిత్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా హాజరైన నీలం మధు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి ఏకైకంగా పాటుపడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఇప్పటికే మైనారిటీల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. మెదక్ జిల్లాలోని మైనారిటీల అభ్యున్నతికి తనవంతుగా కృషి చేస్తానని మైనంపల్లి రోహిత్ ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ఇఫ్తార్ విందులో మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మైనార్టీ నాయకులు మున్నాభాయ్ హా, బాంబే తహేర్ సలీం, లల్లు, ముజీబ్ రాజు జహంగీర్, జాఫర్, మెదక్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



**ములకలపల్లి ఏప్రిల్ 6** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరా వుపేట నియోజకవరం ములకలపల్లి మండలంలో బిజెపి 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తమ ఇంటి వద్దనే భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన పార్లమెంటు కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాస్ పాల్గొని కార్యకర్తలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో మూడు నియోజకవర్గాల ఫుల్ టైమర్ ప్రభాకర్ మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పెండ్యాల వెంకట అప్పారావు ప్రధాన కార్యదర్శి శనగపాటి సీతారాములు ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడ్ల రాజు ఓబీసీ అధ్యక్షులు పొన్నూరు భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



**ములకలపల్లి ఏప్రిల్ 6 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో బిజెపి 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తమ ఇంటి వద్దనే భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన పార్లమెంటు కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాస్ పాల్గొని కార్యకర్తలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో మూడు నియోజకవర్గాల ఫుల్ టైమర్ ప్రభాకర్ మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పెండ్యాల వెంకట అప్పారావు ప్రధాన కార్యదర్శి శనగపాటి సీతారాములు ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడ్ల రాజు ఓబీసీ అధ్యక్షులు పొన్నూరు భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా 60 వ వార్షికోత్సవం





**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 6//.** అశ్వారావుపేట నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండలం పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయితీ ఎర్రగుంట జిల్లా పరిషత ఉన్నత పాఠశాల లో శనివారం 60 వ వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఉండేటి ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖ అధికారి సతేనపల్లి సత్యనారాయణ విశిష్ట అథిగా హాజరు అయారు. పాఠశాల పదవ తరగతి మొదటి బ్యాచ్ (1968-69) కు చెందిన వనమా గాంధీ (మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు), రంగినేని సుబ్బారావు, పోల్కంపల్లి భద్రరావు, లను విధ్యార్థి విభాగంలో సన్మానించారు. అదేవిధంగా పాఠశా ల మాజీ ప్రధానోపాధ్యాయులు పెంద్యం- వెంకట్ రమామయ్యను ఉపాధ్యాయులు ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి సత్యనా రయణ మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు, పుర్వ విద్యార్థుల కృషి అమోఘం అని కొనియాడారు. పాఠశాల సంక్షేమనిధి చైర్మన కోటగిరి మోహన్రావు మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదివి పైకి రావలని పేర్కోన్నారు. తదనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థిని, విద్యార్థులకు, బహుమతులు అందజేశారు. అట్టి కార్యక్రమం లో విద్యర్థులు ప్రద ర్శించిన సంస్కృతిక, కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్వర్యంలో సుందరయ్య నగర్ లో ఉచిత వైద్య శిబిరం

**ప్రముఖ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ గోపాల్ రావు పాల్గొన్నారు.**
**సుందరయ్య నగర్ వాసులు ప్రముఖ వైద్య శిబిరాన్ని చక్కగా వినియోగించుకున్నారు.**




**6 ఏప్రిల్, 2024. వరంగల్ న్యూస్:** 14 డివిజన్ ఏనుమాముల సుందరయ్య నగర్ కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో "" ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది "" వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆదేశాల మేరకు, మరియు కాశిబుగ్గ ప్రాథమిక ఆరోగ్య మెడికల్ డాక్టర్లు, ఇతర వైద్య బృందం పదిమందితో ఉచిత వైద్య శిబిరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు నిర్వహించి, సుమారు 600 మంది పేద విద్యార్థులకు ప్రజలకు వైద్య సేవలు అందించడమైనది, బిపి, షుగర్, కొలెస్ట్రాల్, మొదలైన టెస్టులు నిర్వహించి ఉచితముగా మందులు సరఫరా చేయడం జరిగినది, ఈ వైద్య శిబిరంలో హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం,స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్లు వైద్య సేవలు అందించారు, (%ణవీడనూ ఖుతీఖఅస్త్రుశ్రీ% ) వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే వెంకటరమణ సందర్శించి, వైద్య శిబిరాన్ని వైద్యులకు, వైద్య బృందానికి తగిన సూచనలు అందజేశారు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులను ప్రశంసించారు. సుందరయ్య నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మంజుల గెజిటెడ్, ఉపాధ్యాయ బృందం వైద్య శిబిరానికి పూర్తిగా సహకరించి,సౌకర్యాలు కల్పించినారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు, స్థానిక నాయకులు మాట్లాడుతూ కార్యక్రమం నిర్వహిస్తున్న అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు హర్షద్వానాలు తెలుపుతూ, నిరుపేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడం, ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడమేనని, వారి సేవ చిరస్మరణీయమని, సమాజ సేవ చేయడం అతి కొద్ది గొప్ప వ్యక్తిత్వ%శీ% కలవారికి సాధ్యమని పుర ప్రముఖులు, స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కొన్ రెడ్డి మల్లారెడ్డి, నిమ్మకాయల సదానందం ప్రధాన కార్యదర్శి , నాన్నపూ సంజీవరావు కార్యనిర్వహణాధికారి, జాయింట్ సెక్రటరీలు జి నరసింహారావు, డి రాజమౌళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జె పి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీవో తులసీరామ్



**జూలూరుపాడు ఏప్రిల్,06:** జూలూరుపాడు మండల కేంద్రంలో జె పి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,పాపకొల్లు రోడ్డు ప్రధాన రహదారిలో నాగార్జున గ్రామీణ బ్యాంక్ పక్కన శనివారం ఎంపీ ఓ తోట తులసి రామ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇడుపుల రాజు చిన్న వయసులోనే జె పి ఆర్ ట్రస్ట్ ప్రారంభించి ఆ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇడుపుల రాజు, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ యానంద్, కానిస్టేబుల్ సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటీటీలోకి రాబోతున్న 'ప్రేమలు'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?



మలయాళం నుంచి వచ్చి తెలుగులో బ్లాక్ బస్టర్ అయిన చిత్రం ప్రేమలు తెలంగాణ, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రంమాలీవుడ్‌లో విడుదలై ఒక్క కేరళలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇదే సినిమాను తెలుగులో రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చాడు. మార్చి 08న తెలుగులో విడుదలైన ఈ చిత్రం ఇక్కడ కూడా పాజిటివ్ రెస్పాన్స్‌తో దూసుకుపోతుంది. ఇప్పటివరకు తెలుగులో రూ.12 కోట్లకు పైగా వసూళ్లను తీసుకువచ్చింది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓటీటీ అప్‌డేట్ వచ్చింది.ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ సినిమా మార్చి 29 నుంచి మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రయూనిట్ నుంచి ప్రకటన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా హైదరాబాద్‌లోనే జరుపుకోవడం విశేషం. కేరళ నుంచి తెలంగాణకు జాబ్ చేయడానికి వచ్చిన మలయాళీలు ఇక్కడ ఎలా ఉన్నారు అనే చిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా వచ్చింది.



# ఘనంగా పూజా కార్యక్రమాలు

## పూర్తి చేసుకున్న 'ఆర్‌సీ 16'..

## ఫోటోలు వైరల్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. రామ్ చరణ్ 'ఉప్పెన' డైరెక్టర్ బుచ్చిబాబు సాన కలయికలో 'ఆర్‌సీ 16' అనే ప్రాజెక్ట్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించనుండగా తాజాగా ఈ ప్రాజెక్ట్ బుధవారం పూజా కార్యక్రమాలు పూర్తిచేసుకుంది.ఈ సినిమా లాంఛింగ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరుగగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఆస్కార్ అవార్డు విజేత ఏ.ఆర్ రెహమాన్‌తో పాటు, మెగాస్టార్ చిరంజీవి, అల్లు అరవింద్, బోనీ కపూర్ రామ్ చరణ్ సందడి చేశారు.

మరోవైపు ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి.ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాగ్‌డ్రాప్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీ మేకర్స్ సమర్పిస్తున్నది. వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలపై వెంకటసతీశ్ కిలారు అత్యంత భారీ వ్యయంతో నిర్మించనున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని బుచ్చిబాబు సిద్ధం చేశారని యూనిట్ సభ్యులు తెలిపారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ మొదలు కానుంది.

# సెన్సార్ కంప్లీట్ చేసుకున్న శ్రీవిష్ణు 'ఓం భీమ్ బుష్'

టాలీవుడ్ యువ నటులు శ్రీవిష్ణు, రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఓం భీమ్ బుష్' లాజిక్.. ఓన్లీ మ్యాజిక్ అనేది ఈ సినిమా ఉపశీర్షిక. రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు 'హుషార్' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా మార్చి 22న




ప్రేక్షకుల ముందుకు రానుండగా తాజాగా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది.సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాలో రీతు వర్మ, ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, మరియు రచ్చ రవి ఈ సినిమాలో కీలకమైన పాత్రలో కనిపించనున్నారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గుప్త నిధులు కోసం సైంటిస్టులమని చెప్పి భైరవపురం అనే గ్రామంలో అడుగుపెట్టిన ముగ్గురు యువకుల కథ ఈ సినిమా.

# డీజే టిల్లుని మించేలా..



'డీజే టిల్లు రిలీజ్ సమయంలో సినిమాపై అంతగా అంచనాలు లేవు. అందుకే టీమ్ అంతా ఎలాంటి ఒత్తిడి లేకుండా పని చేశాం. కానీ 'టిల్లు స్క్వేర్' పై మాత్రం ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. దాంతో మాపై బాధ్యత పెరిగింది. అందరం కలిసి గొప్ప చిత్రాన్ని అందించేందుకు ప్రయత్నించాం. తప్పకుండా ఈ సినిమా మీ అంచనాలను అందుకుంటుంది' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా మల్లిక్ రామ్ దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న 'టిల్లు స్క్వేర్' చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది.అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. ఈ సినిమాలోని 'ఓ మై లిల్లీ' అనే పాటను సోమవారం విడుదల చేశారు. అచ్చు రాజమణి స్వర పరచిన ఈ పాటను శ్రీరామ్‌చంద్ర ఆలపించారు. సిద్ధు, రవి ఆంథోని రచించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ 'వేసవి సీజన్‌లో తొలి చిత్రం కాబట్టి మాకు కలిసొస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమాలో యువతతో పాటు ఫ్యామిలీ ప్రేక్షకుల్ని అలరించే అన్ని అంశాలుంటాయి. ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నది' అన్నారు. ఈ సినిమా రిలీజ్ కోసం తాను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నానని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ చెప్పింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు ఈ చిత్రాన్ని తెరకెక్కించాయి.


# టిల్లన్న మ్యాడ్ పార్టీ షురూ.. అనుపమ పరమేశ్వరన్ పోస్ట్ వైరల్




టాలీవుడ్ యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ అనుపమ పరమేశ్వరన్ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టిల్లు 2 నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. మార్చి 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది సిద్ధు టీం. తాజాగా అనుపమ పరమేశ్వరన్ టిల్లన్న మ్యాడ్ పార్టీ ఇంకో 9 రోజుల్లో షురూ అవుతుంది.టిల్లు 2 మార్చి 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతుంది..అంటూ కొత్త పోస్టర్ షేర్ చేసుకుంది. ఈ లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఇప్పటికే షేర్ చేసిన టిల్లు 2 గ్లింప్స్‌తోపాటు టికెటే కొనకుండా, రాధికా రాధికా పాటలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు రీసెంట్‌గా రిలీజ్ చేసిన సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది..సిద్ధు, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీ రైడ్ సీన్‌తో గ్లింప్స్ షురూ కాగా.. టిల్లుకు బర్త్ డే విషెస్ చెప్పిన హీరోయిన్..గతేడాది నీ పుట్టినరోజు నువ్వెక్కడున్నావ్ అని అడుగుతుంది. ఆ తర్వాత ఫస్ట్ పార్టు సీన్లను మరోసారి చూడొచ్చు. మేం మా ఫ్రెండ్స్ అంతా కలిసి సినిమా చూసినం. నల్లమల ఫారెస్ట్.. నల్లచీర..ఏ ఫిలిం బై రాధిక.. ఏవో పాత జ్ఞాపకాలు నావి..

పాతయేగానీ తీపియైతే కావు.. అంటూ సిద్ధు డైలాగ్స్ చెబుతూ అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు.టిల్లు 2 నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు టికెటే కొనకుండా పాటలకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మిస్తోన్న ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఓటీటీలోకి హృతిక్ రోషన్ 'ఫైటర్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన తాజా చిత్రం ఫైటర్ .సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథనాయికగా నటించగా.. అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25నప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టర్‌గా నిలిచింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది.ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ వేదికగా మార్చి 21 నుంచి అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని నెట్ ఫ్లిక్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ సినిమాలో హృతిక్ రోషన్ స్క్వాడ్రన్ లీడర్ షంషేర్ పఠానియా (పాటీ)గా కనిపించనుండగా.. స్క్వాడ్రన్ లీడర్ మిన్నిగా (దీపికా పదుకొనే).. గ్రూప్ కెప్టెన్ రాకేష్ జై సింగ్ పాత్రలో అనిల్ కపూర్ కనిపిం చను న్నాడు. ఈ మూవీని వయాకామ్ 18 స్టూడియోస్-మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించాయి.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో సంషేర్ పఠానియా అలియాస్ పాటీ (హృతిక్ రోషన్) స్క్వాడ్రన్ లీడర్‌గా పనిచేస్తుంటాడు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను నిర్విఘ్నంగా నిర్వర్తించే క్రమంలో.. కొన్ని నియమ, నిబంధలను దాటి సాహసాలు చేస్తాడు. ఈ క్రమంలో జరిగిన ఓ ఘటనకు అతను బాధ్యుడని నింద పడుతుంది.

అయితే రెండేళ్ల తర్వాత మళ్లీ ఓ ఆపరేషన్ కోసం శ్రీనగర్ వస్తాడు పాటీ. ఈ క్రమంలోనే పుల్వామాలో తీవ్రవాద దాడి తర్వాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్.. పాకిస్తాన్‌లోని టెర్రరిస్ట్ క్యాంపుపై సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. అయితే అనుకోకుండా ఓ సుఖోయ్ యుద్ధ విమానం పాక్ ఆర్మీకి చిక్కుతుంది. దానిలో ఇద్దరు పైలెట్లు ఉంటారు. వాళ్లను ప్రాణాలతో వెనక్కి తీసుకు రావడం కోసం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఏం చేసింది? పాటీ మళ్లీ రూల్స్ ను క్రాస్ చేశాడా ? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com